www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 14 జూన్ 2023



'స్పందన' ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్ మర్మత్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక మనుమసిద్ధి నగర్, ఎసి నగర్, వెంకటేశ్వర పురం తదితర ప్రాంతాలకు సంభందించి "జగనన్నకు చెబుదాం", స్పందనలో పునరావతమైన ఫిర్యాదులను కమిషనర్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం అందించి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ వికాస్ మర్మత్

నారా లోకేష్‌కు ఘన స్వాగతం..!

జిల్లాలోకి ప్రవేశించిన నారా లోకేష్‌కు స్వాగతం పలిక ఆయన వెంట నడుస్తున్న జిల్లా టిడిపి నేతలు

- జిల్లాలో అడుగుపెట్టిన 'యువగళం'
- వేలాదిమంది ఆహ్వానం
- నెల్లూరు - ముంబయ్ హైవేపై గంటల కొద్ది ట్రాఫిక్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తోన్న యువగళం మంగళవారం నెల్లూరు జిల్లాకు ప్రవేశించింది.సాయంత్రం ఐదు గంటలకు బద్వేల్ నుంచి మర్రిపాడు సమీపంలోని కదిరి నాయుడుపల్లి సరిహద్దుకు ప్రవేశించింది.కడప, అనంతపురం, కర్నూల్ జిల్లా నాయకులు లోకేష్ వెంట జిల్లా సరిహద్దు వరకూ వచ్చారు. సరిహద్దు వద్ద నెల్లూరు జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్, ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆయనకు ఎదురొచ్చి స్వాగతం పలికారు. సరిహద్దు ప్రాంతంలో భారీ క్రేన్‌తో గజమాల వేశారు. పది నియోజకవర్గాల నుంచి వందలాది వాహనాల్లో జిల్లా నలుమూలల నుంచి తరలొచ్చారు. లోకేష్ బాబు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. నాయకులు, కార్యకర్తలు బాణ సంచా కాల్చుతూ పూల వర్షం కురిపించారు. దుత్తలూరు, ఆత్మకూరు మార్గంలో వాహనాలు రోడ్డుపై పెట్టడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. నేతలు, కార్యకర్తలు లోకేష్ వెంట పరుగులు తీశారు. సాయంత్రం ఐదుగంటలకు జిల్లాలో పర్యటించిన లోకేష్ పాదయాత్ర రాత్రి 9గంటల వరకు దాదాపు 14కిలోమీటర్లు సాగింది. అటవీ ప్రాంతం కావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ రాత్రికి పడమటినాయుడుపల్లి ప్రాంతంలో బస చేస్తారు. లోకేష్ పాదయాత్ర ఇప్పటి వరకూ 1600కిలోమీటర్లు పూర్తి చేసుకుంది.నేడు 1600కిలోమీటర్ల స్థూపాన్ని మర్రిపాడు మండలంలో నేతలు ఏర్పాటు చేశారు. దీన్ని లోకేష్ ప్రారంభించనున్నారు. జిల్లా సరిహద్దు వరకూ వచ్చిన ఇతర జిల్లాల నాయకులు అక్కడ నుంచి వెనుదిరిగారు. లోకేష్ పాదయాత్రలో ఆనం రామనారాయణరెడ్డి, బద్వేల్ మాజీ ఎంఎల్ఎ విజయమ్మ, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

జనంతో కిక్కిరిసిన రహదారి

సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

నాడు - నేడు పనుల పురోగతిలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు సకల వసతులు సమకూర్చి కార్పొరేట్ తరహాలో విద్యను అందించాలనే ప్రభుత్వ లక్ష్యం సత్ఫలితాల నిస్తోందని, దీంతో అందరి చూపు ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లిందని జిల్లా సమగ్ర శిక్ష ఏపిసి సిహెచ్ ఉషారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరి ఊహకు అందని విధంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన మనబడి నాడు నేడు రెండో విడత పనుల పురోగతిలో రాష్ట్రంలోనే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలోని 1376 పాఠశాలల్లో చేపట్టిన నాడు నేడు రెండో విడత పనులు త్వరలోనే పూర్తికానున్నాయని, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, వంట గదులు, గ్రీన్ బోర్డులు, ఫర్నిచర్, ఎలక్ట్రిఫికేషన్, చిన్నచిన్న మరమ్మత్తు పనులు ఇలా 9 రకాల పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే 64.87 శాతం పనుల పురోగతితో మన జిల్లా ప్రథమ స్థానంలో ఉందని ఆమె పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికులకు

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

మాట్లాడుతున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు

ప్రజాశక్తి -నెల్లూరు :మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం మున్సిపల్ కార్మికులందరినీ ఫర్మినెంట్ చేసేంతవరకు పోరాటం కొన సాగిస్తామంటూ: ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 53, 54 డివిజన్లలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు జనార్ధన్‌రెడ్డి కాలనీ ప్రాంతంలో నిరసన, ధర్నా చేపట్టారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నమ్మక ద్రోహం చేయడం తగదన్నారు. ఫర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 40 ఏళ్లపైబడి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. చట్ట ప్రకారం అమలు కావాల్సిన సెలవులు అమలు కావడం లేదన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ బెనిఫిట్స్ అందడం లేదన్నారు. ఇచ్చిన హామీమలు అమలు చేసేంతవరకు పోరాటం కొన సాగిస్తామన్నారు. ఈ కార్యరకమంలో సిఐటియు నగర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం ప్రసాద్, నాయకులు నక్క వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్యమ్మ,బక్క ఏసు , శైలజ, ప్రేమ పాల్గొన్నారు.

కాలువల్లో వ్యర్థాలు వేస్తే జరిమానా

వ్యర్థాలను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :కార్పొరేషన్ పరిధిలోని మురుగునీటి డ్రెయిన్ కాలువల్లో వ్యర్థాలు వేసిన వారికి జరిమానాలు విధించాలని, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. మంగళవారం పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక వెంకటేశ్వరపురం ప్రాంతంలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ డ్రెయిన్ కాలువల్లో క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టాలని, సిల్టు వ్యర్థాలను ఎప్పటి కప్పుడు తొలగించాలని ఆదేశించారు. వీధుల్లోని లిఫ్ట్ పాయింట్ల వద్ద చెత్తను వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, కచ్చితంగా డోర్ టు డోర్ చెత్త సేకరణ మాత్రమే జరిగేలా పర్యవేక్షించాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక విజయ డైరీ సమీపంలోని దుకాణాల నిర్వహకులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ వ్యర్థాలను రోడ్డు మీద, కాలువల్లో వేయరాదని, ప్రతీ దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్ లను తప్పనిసరిగా ఉంచాలన్నారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు. సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటింటికి 'ఇంటూరి'

ప్రజాశక్తి -కందుకూరు :మండలంలోని మహదేవపురం పంచాయతీలో ఇంటింటికి ఇంటూరి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మినీ మేనిఫెస్టోను వివరించడం ప్రజా సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా 3 రోజులపాటు ఇంటింటి తలుపు తట్టిన నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పంచాయతీలోని మహాదేవ పురం, శ్రీని వాసకాలనీ, క్రాంతినగర్, ఎస్‌టి కాలనీ, కాకిబంగారక్కపాలెం, లుంబినీ వనం, అంకమ్మతల్లి కాలనీ, కలవకూరి వారి కొష్టాలు, మాల్యాద్రి కాలనీ ప్రాంతాల్లో 350కి పైగా కుటుంబాలతో నేరుగా ఇంటూరి మాట్లాడారు. కార్యక్ర మాన్ని విజయ వంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

అబ్దుల్ అజీజ్‌కు పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ అనారోగ్య కారణంగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.అయనను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం మంగళవారం అజీజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, కందుకూరు నియోజకవర్గ ఐటిటిపి కో ఆర్డినేటర్ షేక్ మున్నా, నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కన్వీనర్ షేక్ మాబాషా ఉన్నారు.

అజీజ్‌ను పరామర్శిస్తున్న ఇంటూరి, శివరాం

లోకేష్ పాదయాత్ర రూట్ మ్యాప్‌పై చర్చ

ప్రజాశక్తి-కందుకూరు : నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రపై చర్చి ంచేందుకు పార్టీ సీనియర్ నేతలు నెల్లూరులో సమావేశమయ్యారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర , బనగానపల్లె మాజీ ఎంఎల్ఎ బిసిజనార్దన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం కలిసి, పాదయాత్ర రూట్ మ్యాప్‌పై చర్చించారు.

'ఆనం'కు 'ఇంటూరి' సత్కారం

తొలుత వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డిని ఆయన నివాసంలో, ఇంటూరి నాగేశ్వరరావు , దివి శివరాం మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రామనారాయణ రెడ్డిని ఇంటూరి నాగేశ్వరరావు సత్కరించారు. రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, లింగాబత్తిన మాల్యాద్రి, షేక్ మాబాషా, ముచ్చు ఓంకారం ఉన్నారు.

ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డిని సత్కరిస్తున్న టిడిపి నాయకులు

ప్రచార బృందానికి స్వాగతం

ప్రజాశక్తి-నెల్లూరు :స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ కేంద్ర మంత్రి కౌశల్ కిషోర్ సూచనల మేరకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం వ్యతిరేక "నషా ముక్త్ భారత్ అభియాన్" ప్రచారాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బందాన్ని కమిషనర్ వికాస్ మర్మత్ అభినందించారు. అంతర్జాతీయ పర్వతా రోహకుడు అనిల్ కుమార్ సారధ్యంలో కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్న ప్రచార బృందాన్ని కమిషనర్ మంగళవారం స్వాగతించారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

పోలీసు పిల్లలు క్రమశిక్షణతో కాలాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోని తల్లిదండ్రులకు సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి కోరుకున్న కార్పొరేట్ కళాశాలలలో ఉచిత ప్రవేశాలు కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌పి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ జీవిత లక్ష్యం ఆధారంగా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి వెళ్లాలని, అందుకు సమయపాలన, సద్వినియోగం చాలా ముఖ్యమన్నారు. తద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మొత్తం 90 మంది పోలీసు పిల్లలకు 10 కార్పొరేట్ కళాశాలలలో ఉచిత అడ్మిషన్స్ కేటాయించారు. పిల్లల ఉన్నతి కోరేది, మంచి చెడులను తెలిపేది తల్లిదండ్రులు మాత్రమే దీనిని గుర్తించి పిల్లలు ప్రతి విషయాన్ని తల్లిదండ్రులతో పంచుకోవాలన్నారు. పోలీసు పిల్లలు ఉన్నత స్థాయిలో ఉన్నారంటే డిపార్టుమెంట్‌కు, విధి నిర్వహణలో ఉన్న ప్రతి పోలీసుకు చాలా గౌరవం.. మొదట సంతోషపడేది తల్లిదండ్రులే అన్నారు.అందరూ ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అందుకు తగినట్లు పోలీసు శాఖ సహకారం ఉంటుందని, ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదవాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అడిషినల్ ఎస్‌పి (అడ్మిన్) మాట్లాడుతూ ఉచిత అడ్మిషన్స్ పొందడమే కాకుండా కష్టపడి చదవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసు పిల్లలు అంటే ప్రత్యేకంగా క్రమశిక్షణ కలిగి, అన్నింటిలో ముందు ఉండాలన్నారు.పోలీసుల సంక్షేమం కొరకు ఎంతో తోడ్పాటును అందిస్తున్న యస్.పికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉచిత అడ్మిషన్స్ అందించిన కళాశాలల యాజమాన్యాలకు కతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : స్కూల్ బస్సుల ఫిట్‌నెస్, విద్యాసంస్థల యజమాన్యులతో మోటారు వాహనాల తనిఖీ అధికారి ఎస్‌కె ఎండి రఫీ స్థానిక ఎంవిఐ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కందుకూరు ఎం.వి.ఐ ఆఫీస్ పరిధిలో ఇప్పటి వరకు 50 వాహనాలు ఫిట్‌నెస్ జారీచేశారు. కళాశాలలు పునః ప్రారంభించిన సందర్భంగా జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనరు ఆదేశాల మేరకు ఫిట్నెస్ లేని విద్యాసంస్థలకు సంబంధించిన బస్సులపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా టాక్స్, ఫిట్నెస్ లేని బస్సుని మంగళవారం సీజ్ చేశారు. ప్రతిరోజూ తనిఖీలు చేస్తున్నామ న్నారు. ఈ తనిఖీలలో ఫిట్నెస్ లేకున్నా , టాక్స్ , పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా అటువంటి బస్సులను సీజ్ చేస్తామ న్నారు. విద్యాసంస్థలకు సంబంధించిన బస్సులు నడుపు డ్రైవర్లు 60 సంవత్సరముల లోపువారై మాత్రమే ఉండవలెనని తెలిపారు. 60 ఏళ్ల దాటినా డ్రైవర్లు విద్యాసంస్థలకు సంబంధించిన బస్సులు నడుపరాదని తెలియజేశారు.

పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఎండల తీవ్రత తగ్గకపోవడంతో మరో వారం రోజులు పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు ఓ ప్రకటన విడుదల చేశారు. 40 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపధ్యంలో చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

లబ్ధిదారులు గుర్తింపు

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పి.ఎమ్.జె.జె.వై) పథకంలో 132008 మందిని బీమా లబ్ధిదారులుగా గుర్తించారని, అర్హులందరికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్య సదుపాయం భీమా కవరేజ్ గా లభిస్తుందని కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పి.ఎమ్.జె.జె.వై భీమా పథకంలో ఇప్పటివరకు 83929 మంది లబ్ధి దారులుగా దరఖాస్తు చేసుకున్నారని, 48079 మందిని లబ్ధిదారులుగా చేర్పించనున్నామని తెలిపారు.

గుడిసెలు తొలగించాలని నోటీసులు

'ఇంటూరి'ని కలిసిన బాధితులు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని 26వ వార్డు, కేసరగుంట కాలనీలో రోడ్డు పక్కన 15 కుటుంబాల వారు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. రోడ్డు విస్తరణ కోసం గుడిసెలు తొలగించాలని మున్సిపాలిటీ సిబ్బంది ఇటీవల నోటీసులు ఇవ్వగా, ఆయా కుటుంబాలు వారు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావును కలిసి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీంతో ఇంటూరి నాగేశ్వరరావు పట్టణ పార్టీ నాయకులు మంగళవారం కాలనీకి వెళ్లి బాధితులతో మాట్లాడారు. ఇళ్లు తొలగిస్తే తామంతా రోడ్డున పడతామని బాధితులు వాపోయారు. 35 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, ఇప్పటికిప్పుడు ఖాళీ చేయమంటే ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు తొలగించకుండా రోడ్డు నిర్మాణం చేపడితే అభ్యంతరం లేదని, అంతేగాని పేదలకు అన్యాయం జరిగితే ఒప్పుకోబోమని, నాగేశ్వరరావు తెలిపారు. అవసరమైతే పోరాటానికైనా సిద్ధమని వారికి భరోసా ఇచ్చారు. పేదలకు అన్యాయం జరగకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ మనోహర్‌ని కోరారు. ఇళ్లను తొలగించకుండా రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు మున్సిపాలిటీ సిబ్బంది సిద్ధమయ్యారు. దీంతో బాధితులు నాగేశ్వరరావుకు కతజ్ఞతలు తెలిపారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు అత్తంటి రత్తయ్య, వార్డు నాయకులు చుండూరి శ్రీను, ఉప్పుటూరి విష్ణు, మల్లవరపు సీత, ఉన్నం కొండలరావు, కల్లూరి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు నవులూరి మాలకొండయ్య, సవలం కేశవులు పాల్గొన్నారు.

ఇంటూరిని కలిసిన బాధితులు

విద్యా కానుక పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని శాఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం జగనన్న విద్యాకానుక పంపిణీ చేశారు. ప్రధానోపాధాయులు సి చిన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య నందించడంతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు అవ కాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించాలని విజ్ఞప్తి చేశారు. వివిపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు వడ్లమూడి రమేష్‌బాబు, విద్యాకమిటి చైర్మన్ డి చిన్నమాల్యాద్రి ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూలు పిల్లలను చేర్పించాలని, ఆటపాటలతో కూడిన విద్యనందించడం జరుగుతుందని స్త్రీ శిశుసంక్షేమ శాఖ మండల పర్యవేక్షకురాలు కె సునీత తెలిపారు. మండలంలోని జమీన్ ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం జగభాగీధార కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించడం వలన చక్కటి విద్యాబోధన అందించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందించే పోషకాలు కూడా పిల్లలకు ఇవ్వడం జరుగు తుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త ఎం జయలక్ష్మి, ఆయా వి క్రిష్ణవేణి పాల్గొన్నారు.

న్యాయం చేయరూ..

ప్రజాశక్తి-ఉదయగిరి

మూడు రోజులు గడుస్తున్నా ఎటువంటి న్యాయం జరగలేదని టిడిపి యువ నాయకులు సయ్యద్ సంధాని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మీడియా పాయింట్లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులు ముందు అన్నా క్యాంటీన్ ఓపెనింగ్ చేసి అందులోనూ వ్యర్థాలను ఎదురుగా ఉన్న పవిత్ర శ్మశాన వాటికలో వేయగా సయ్యద్ అన్వర్ హుస్సేన్ అడగగా అతనిపై దుర్భాషలాడారు ఆయన ప్రభుత్వ ఉద్యోగి కించపరిచే విధంగా మాట్లాడడంపై సయ్యద్ సంధాని కుమారుడు తెలపగా నిర్వాహకులను అడగగా వారు ఎటువంటి సమాధానం చెప్పకపోవడంతో న్యాయం కోసం పోలీసులు ఆశ్రయించామని ఇంతవరకు పట్టించుకోకపోవడం బాధాకరంగా ఉందని అలాగే టిడిపి నాయకులు కూడా పట్టించుకోకపోవడం మరింతగా బాధగా ఉందన్నారు. ఈ విషయంపై ఎంపీ బొల్లినేని వెంకటరామారావుకు తెలపగా ఆయన స్పందించి వారితో మాట్లాడితే సమస్య పరిష్కరిస్తానని చెప్పడం సంతోషంగా ఉన్నారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం ఇలా నాయకులను కించపరిచే విధంగా మాట్లాడడం బాధాకరం ఉందని సంబంధిత జిల్లా మండల స్థాయి అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పాల్గొన్నారు.

జిప్సం వాడకం తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి

వేరుశనగ పంటలో గింజె సరిగ్గా కట్టాలన్నా, గింజలో నూనె శాతం బాగుండాలన్నా జిప్సం వాడకం తప్పనిసరి అని కృషి విజ్ఞాన కేంద్ర జిల్లా విషయ నిపుణులు పంటల ఉత్పత్తి విభాగం డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిప్సంలో కాల్షియం 23.5 శాతం గంధకము 18.6 శాతం పోషకాలు ఉంటాయన్నారు. వేరుశనగ పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే సేంద్రీయ, రసాయన ఎరువులతో పాటు జిప్సం వినియోగం అవసరమేనని జిప్సం వాడకం వల్ల తాలు కాయలు రాకుండా చూసుకోవచ్చన్నారు. అంతేకాకుండా కాయల్లో గింజలు నిండుగా ఉండి కాయపై తొక్క గట్టిగా, బరువుగా ఉంటుందన్నారు. ఈ కాల్షియం నేలను గుల్లబరిచి పోషకాలను వేర్లు తీసుకునేందుకు సహకరించడంతో పాటు నేలలో ఊడలు సులభంగా దిగుతాయన్నారు. గింజలు బలంగా ఉండి కాయలో పప్పుశాతం పెరిగి దిగుబడులు 20-25 శాతం పెంచుకోవచ్చని పైరుకు ఆకుమచ్చ, కాయకుళ్ళు తెగుళ్లను తట్టుకునే శక్తి పెరుగుతుందన్నారు. గంధకము గింజలో నూనె శాతాన్ని పెంచుతుందని జిప్సంను గర్భ పూత దశలో 35-40 రోజులకు సమయంలో వేసు కొంటే రెండవ సారి కలుపు తీసే ముందు జిప్సంను వేసి తవ్వితే కాయలు అభివృద్ధి చెందే పొరల్లో 4-5 సెంటీమీటర్ల లోతులో పడుతుందన్నారు.

150మందికి రక్తపరీక్షలు

ప్రజాశక్తి-కావలి

ప్రపంచ రక్తదాతల దినోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక విశ్వ జూనియర్ కళాశాలలో రక్తగ్రూపు నిర్ధారణ శిబిరం నిర్వహించారు. టీం సేవియర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, గ్రూపు కార్డులు అందజేశారు. విద్యార్థులకు రక్తం, రక్తంలోని గ్రూపులు, రక్తదానం గురించి అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ అల్తాఫ్, టీం సేవియర్స్ సుశీల్, మ్యనిష్, కౌశిక్, ప్రేక్ష, భార్గవ్, కీర్తి, నాగేంద్ర, కళ్యాణి, ఆకాంక్ష పాల్గొన్నారు.

తయారీ, గడువు తేదీలు ముద్రించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చిన్న పిల్లలు, పెద్దలు తినే చల్లని పానీయాలు, ఐస్‌క్రీమ్ తయారీదారులు వారి ఇష్టానుసారం తయారీ తేదీ, గడువు తేదీ లేకుండా కొంతమంది గడువు తేదీ ఉండి తయారీ తేదీ లేకుండా మరికొంతమంది ఐస్‌క్రీమ్ తయారు చేస్తూ జిల్లా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఏపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, ఏపి స్టేట్ ఈసీ మెంబర్ చల్లాలి వెంకట్ మోహన్ తెలిపారు. వీటిని తిని చిన్న పిల్లలు, పెద్దవాళ్లు అనారోగ్య పాలు కాకుండా వారి ఆరోగ్యాన్ని వారే కాపాడుకునే విధంగా మీరు కొనుగోలు చేసే ప్రతి ఐస్ క్రీమ్‌పై తయారుచేసిన గడువు తేదీ ఉండేలా చూసుకోవాలన్నారు.

బిఎల్ఒలతో తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి-సంగం

తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్, బిఎల్ఒలతో తహశీల్దారు లక్ష్మీ ప్రసన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లను తప్పిదం జరిగి ఉంటే గుర్తించాలని తెలిపారు. గ్రామాలలో ఓటర్ లిస్టును పరిశీలించాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన విద్యార్థిని విద్యార్థులు ఓటర్లుగా అప్లై చేసుకోవాలన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం నాగులవరం వాసులు కాంద్ర గంగినాయుడు కుమారుడు కాంద్ర సతీష్ ఆదరణ కేంద్రానికి రూ.15వేల విలువ చేసే నిత్యావసర వస్తువులను కావలి లోక్అదాలత్ కమిటీ మెంబర్ మాలకొండారెడ్డి చేతుల మీదుగా మంగళవారం వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ సతీష్ నాయుడు ఇలాంటి ఆనాధలను గుర్తించి వారికి సహాయం అందజేయడం ప్రశంసనీయమన్నారు. రెండు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా ఆదరణకేంద్రం సామాన్యులకు విసయం ద్వారా సతీష్ నాయుడు లాంటి వారు సమాజానికి అవసరమన్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని, సతీష్ ప్రతినెలా 1వ తేదీ ఆదుకుంటూనే సహాయం చేసే వ్యక్తి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన జాగృతి వేదిక ప్రధాన కార్యదర్శి బావిట్ల వెంకటపతి, పీస్ ప్రత్యూష్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఒ వెంకట సుబ్బారావు ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరును పంచాయతీ కార్యదర్శులు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశామన్నారు. ఆయుష్మాన్ భారత్, వైఎస్ఆర్ బీమా యోజనా పురోగతిపై సమీక్ష నిర్వహించామని, వివిధ సంక్షేమ పథకాల అమలుపై సచివాలయ సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జహీర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అన్నవరంలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని అన్నవరంలో బుధవారం రెవెన్యూ సదస్సు జరుగుతుందని డిప్యూటీ తహశీల్దార్ భరత్ ప్రకటనలో తెలిపారు. ప్రధాన గ్రామంలోని ఎంపిపి స్కూల్ వద్ద గ్రామసభ ఉదయం 10:00 నుండి ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. అన్నవరం పంచాయతీ పరిధిలోని అగ్రహారం, గట్టంవారిపాలెం ప్రధాన గ్రామంలో రెవెన్యూ సదస్సు గురించి టామ్‌టామ్ చాటింపులు వేయించడం జరిగిందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు అర్జీల ద్వారా తమ సమస్యలను తహశీల్దార్‌కు తెలియజేయాలని కోరారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి - కావలి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన వైఎస్ఆర్ బీమా పథకంలో భాగంగా కావలి పట్టణంలోని 28వ వార్డులోని దారావారివీధిలో నివసిస్తున్న దాసరి రాయల్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం అధికారులు అందజేశారు. పట్టణంలోని టిటిడి కళ్యాణమండపం వద్ద టిఫిన్ బండి పెట్టుకుని జీవనం సాగిస్తున్న రాయల్ 10వ తేదీన బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందారు. కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్పందించి, బీమా పథకాన్ని మంజూరు చేయించారు. కలిగిరి మండలం గుడ్లదోన సమీపంలోని ఎరుకలరెడ్డిపాలెం గ్రామంలో దాయల్‌కు ఖననం చేసేందుకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు, 21వ సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ శ్రీనివాసులు వార్డు కన్వీనర్ శ్రీనివాసులు మృతుడు రాయల్ భార్య సునీతకు అందజేశారు. మిగతా రూ.90వేలను వారి అకౌంట్‌లో జమచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు కన్వీనర్ సున్నామురళి, ఇన్‌ఛార్జి దావులూరి పవిత్రన్ విచారం వ్యక్తం చేసి, బాధిత కుటుంబానికి అండదండలుగా ఉంటామని, అన్నివిధాల సహకారాలు అందజేస్తామన్నారు.

అనుమతుల్లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

అనుమతులు లేకుండా ఇసుక వంటివి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కలిగిరి సెబ్ ఎస్ఐ ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం వరికుంటపాడు మండలంలోని తూర్పు బోయమడుగుల పెద్దాపేరువాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆయన దాడి చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి రూ.10వేలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

కరెంటు ఛార్జీలను తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి

పెంచిన కరెంటు ట్రూ అప్ ఛార్జీలు తగ్గించాలని మంగళవారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎ.ఇ.టి. యస్థాని బాషాకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే నవరత్నాల పాలన, ప్రజలపై భారాలు లేని పరిపాలన, ప్రజా సంక్షేమం కోసం మంచి పరిపాలన అందిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి, అనేకసార్లు కరెంటు ఛార్జీలు పెంచారని విమర్శించారు. రకరకాల యూజర్ ఛార్జీల పేరుతో ప్రజల వద్ద నుండి కరెంటు ఛార్జీలు ఎక్కువ డబ్బులు ఇప్పటికే వసూలు చేస్తున్నారన్నారు. పెరిగిన కరెంటు బిల్లులు ప్రజలు కట్టలేక ఇప్పటికే ఇబ్బందులు పడుతుంటే మళ్లీ ఇప్పుడు ట్రూ ఆఫ్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారన్నారు. ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.6000కోట్లు రాష్ట్ర ప్రజలపై భారం మోపుతున్నారని 2023 ఏప్రిల్ నుండి ప్రతినెలా విద్యుత్ ఛార్జీలు సవరించే కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అంతేకాకుండా స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకొచ్చి ఇంకా ప్రజలపై ఎక్కువ భారం మోపే అవకాశం ఉందన్నారు. ఈ విధానాలు చూస్తుంటే ప్రజలపై భారాలు మోపడమేనా.. ప్రభుత్వ ధ్యేయం అని, ఇదేనా నవరత్నాల పరిపాలన.. అని ప్రశ్నించారు. ఈ విధానాలు చూస్తుంటే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రెండు కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చడమేనని, దీనివల్ల ప్రజలపై భారాలు మోపుతున్నారని ఇది చాలా అన్యాయమని, రాబోయే రోజులలో తగిన సమయంలో ఈ ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు పోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీలు సర్దుబాటు ఛార్జీలను వెంటనే తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కరెంటు ఛార్జీలు తగ్గించ కపోతే మరో విద్యుత్ పోరాటం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన రావు, నాయకులు షేక్.మస్తాన్, టి.రత్నం, సిహెచ్. వెంకయ్య, కె.చెన్నయ్య, మోతే సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

కార్మికుడికి ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రమాదవశాత్తు గాయపడిన భవన నిర్మాణం కార్మికుడు గోసి బలరాంకు సిఐటియు ఉదయగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం స్థానిక బెస్తకాలనీకి చెందిన కార్మికునికి మెరుగైన వైద్యం కోసం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భవన కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ ఉస్మాన్ అలీ మాట్లాడుతూ భవనిర్మాణ కార్మికులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు. ప్రమాదవశాత్తు గాయపడిన ప్రతి భవన కార్మికుడికి తమ సంఘం ఆర్థికసాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులు బొజ్జ శ్రీనివాసులు, షేక్ మస్తాన్, షేక్ రసూల్, యు భీమయ్య, తదితరులున్నారు.

పోస్టాఫీస్‌ను పున:ప్రారంభించాలి

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని కచేరిమిట్ట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌ను మళ్లీ ప్రారంభించాలని కోరుతూ జెవివి ఆధ్వర్యంలో మంగళవారం కావలి హెడ్‌పోస్ట్ ఆఫీసుకు విచ్చేసిన జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. కావలి ప్రాంతంలోని కచేరిమిట్ట పోస్ట్ ఆఫీస్‌లో పేదలు బాలకృష్ణారెడ్డి నగర్, వెంగళరావు నగర్, ఇందిరా నగర్, తుఫాన్ నగర్‌లో నివసిస్తున్న ప్రజలు వారి ఆర్థిక అభివృద్ధి కోసం కావలి కచేరిమిట్ట పోస్ట్ ఆఫీస్‌లో అకౌంట్స్ తెరుచుకొని లావాదేవీలు జరుపుకునేవారని తెలిపారు. అయితే కచేరిమిట్ట ఆఫీసును కావలి హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో కలిపి వేశారన్నారు. దీనివల్ల ఆ ప్రాంత ప్రజలు పోస్ట్ ఆఫీస్‌కి రావడానికి చాలా దూరమై ఇబ్బంది పడుతున్నారని, వారి దైనందిన జీవితం ఇబ్బందికరంగా మారిందని, వారు లావాదేవీలు జరుపడానికి కావలి హెడ్‌పోస్ట్ ఆఫీస్‌కు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కావలి హెడ్ పోస్ట్ ఆఫీస్‌కి రావడానికి ఒక పూట పడుతుందని, చిన్నచిన్న పనులు చేసుకునే పేద ప్రజలకు కడుభారంగా మారిందన్నారు. కావున కచ్చేరిమిట్ట బ్రాంచ్‌ను పునప్రారంభించి ప్రజలకు సహకరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో కావలి జెవివి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట.వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి.హరినాథ్, జెవివి సీనియర్ సభ్యులు జాన్, ఎం.రమణయ్య, తుమ్మల.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి సచివాలయం-2లో మంగళవారం ఉపాధి హామీ కూలీలకు రూ.600 కూలీ ఇవ్వాలని, ఎండాకాలంలో మజ్జిగ, మంచి నీరు, పని ప్రదేశంలో తగిన సౌకర్యాలు కల్పించాలని సచివాలయం అడ్మిన్‌కు వ్యకాసం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు వినతి పత్రం అంజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి, మండల నాయకులు ఆంథోనిబాబు, అచ్చయ్య, రమణమ్మ, శీనమ్మ, యానాదయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాలకొండారెడ్డి

వివాహ రిజిస్ట్రేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి - కావలి

సమాజంలో ప్రతి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకుని రక్షణ పొందాలని లోక్అదాలత్ సభ్యులు ముడిగండ్ల మాలకొండారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాతవూరు పంచాగ్నుల వారివీధి అంగన్‌వాడీ కేంద్రంలో వివాహ రిజిస్ట్రేషన్ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. యువతీ యువకులు ఈ చట్టంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. బహుభార్యాత్వాన్ని నివారించడానికి ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా రక్షణ అధికారులు ఎన్.పవన్ కుమారి, వై.రంగపవిత్ర, షేక్.రహమతున్నిసా మాట్లాడుతూ మహిళా చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకుని, రక్షణ పొందాలని కోరారు. అనంతరం వైఎస్ఆర్ సంపూర్ణపోషణ కిట్‌లను గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.జ్యోతి, షేక్.సర్తాజ్, ఎ.రమణమ్మ, తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రతి గ్రామంలోని సమస్యలను గుర్తించే విధంగా ప్రత్యేకంగా ఓ వ్యవస్థను తీసుకొచ్చామని, దీని ద్వారా ముఖ్యంగా రెవెన్యూ, గృహ నిర్మాణాలపై దృష్టి సారిస్తున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా రెవెన్యూ, హౌసింగ్‌పై ప్రజలు ఎక్కువ సమస్యలు తమ దృష్టి తీసుకొచ్చారని, చుక్కల భూముల సమస్య పరిష్కారంపై జిఒ విడుదల కావడంతో 80 శాతం మేర సమస్యలు పరిష్కారమయ్యాయని వివరించారు. సమస్యలు తీరిన రైతులకు పాసుపుస్తకాలు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 45రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు వలంటీర్ల సహకారంతో రెవెన్యూ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని నివేదికను జూలై 15లోగా సమర్పిస్తారని, ప్రజాప్రతినిధులు, నాయకులు సైతం ఈ జాబితాను సిద్ధం చేసేందుకు సహకరించాలని, వాటన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. హైలెవల్ కెనాల్ పనుల గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, మూడు నెలల్లో ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారని, సాదాబైనామా సమస్యలను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో గృహ నిర్మాణాలకు 15వేల ఇళ్లు మంజూరయ్యాయని, వాటిని కూడా త్వరగా ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించే ఈ గృహ నిర్మాణాలపై అందరూ శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ముందు పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఎంఎల్ఎ మేకపాటి అధికారులకు తెలిపి సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశంలో పాల్గొన్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

35వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ వైకుంటపురంలోని 35వ వార్డు పోలేరమ్మ సెంటర్ వద్ద తాగునీటికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అక్కడి టిడిపి నాయకుడు మంగళవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు దృష్టికి తీసుకురాగా, హుటాహుటిన సుబ్బానాయుడు వాటర్ ట్యాంకర్‌తో సహా అక్కడికి బయల్దేరారు. అక్కడి ప్రజానీకంతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకొని వారికి ట్యాంకర్ ద్వారా నీటిని అందించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు అక్కడి వారితో మాట్లాడుతూ ఈ సమస్యను త్వరితగతిన మున్సిపల్ అధికారులు పరిష్కరించకపోతే త్వరలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తానని హెచ్చరించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, యూనిట్ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, 35వ వార్డు పార్టీ ముఖ్య నాయకులు తుళ్లూరు శ్రీనివాసులు, బండ్ల తిరుపతి, ఖాదర్ బాషా, ఘట్టమనేని మనోహర్, షేక్ షరీఫ్, బెజవాడ రవీంద్ర, కాకుమాని మాల్యాద్రి, గొర్రెపాటి శోభన్, ప్రసన్న, రాంబాబు, ఆదిలక్ష్మి, తిరుపతమ్మ, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి మర్రిపాడు

మండలంలోని ఇర్లపాడు సచివాలయం పరిధిలోని రాజులపాడు, ఇస్కపల్లి, ఇర్లపాడు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలకు విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రతి గడపకు వెళ్లిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలు తెలిపాలని కోరారు. గ్రామంలో ఎంఎల్ఎ పర్యటన సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటికి అవస్థ పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పొదుపు మహిళలు తమ సమస్యను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని వారికి హామీనిచ్చారు. గ్రామంలోని పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం పాఠశాల మరమ్మతులు చేయించాలని ఎంఎల్ఎ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన పాఠశాలను పరిశీలించి అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే మరమ్మతులు చేయించి విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని కోరారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాను అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా అనే ఉద్దేశ్యంతోనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. సచివాలయం పరిధిలో కోట్లాది రూపాయలు సంక్షేమం, అభివృద్ధి అందజేశారని, ఇంకా అత్యవసర పనుల కోసం సచివాలయం పరిధిలో రూ.20లక్షలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. తాము కూడా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకున్నామని, జూలై 15వ తేదిలోగా సమస్యలన్నింటిని తెలుసుకుని అందరి సమిష్టి సహకారంతో వాటన్నింటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ శ్రీనివాస నాయుడు, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, జయరాం రెడ్డి, నాగేశ్వరరావు, మండల జెసిఎస్ కన్వీనర్ మోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

సచివాలయాల్లో జెసి పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని బీరంగుంట, అల్లూరు-1, 2 సచివాలయాలను మంగళవారం జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పరిశీలించారు. అలాగే ఆయన బీరంగుంట గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఇళ్ల స్థలాలు అలాగే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గోగులపల్లిలో జరిగిన రీ సర్వే రికార్డులను తనిఖీలు చేపట్టి అనేక సలహాలు సూచనలు అందజేశారు. అలాగే సచివాల సిబ్బంది పనితీరు బాగుండాలని తెలియజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

శానిటైజేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి

పంచాయతీలో వాటర్ ట్యాంక్‌లు శానిటైజేషన్ తప్పనిసరిగా చేయాలని ఇఒపిఆర్‌డి మల్లికార్జున ఆదేశించారు. మంగళవారం శకునాలపల్లి పంచాయతీలో చేపడుతున్న వాటర్ ట్యాంక్ శుభ్రం గ్రామంలో చేపడుతున్న శానిటైజేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేస్తూ ప్రతిరోజు గ్రామంలో శానిటైజేషన్ చేయాలన్నారు. గ్రామాల ప్రజలకు సురక్షితమైన నీటిని అందించడమే ధ్యేయంగా విధులు నిర్వహించాలన్నారు. శానిటైజేషన్ విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అట్టివారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అందులో భాగంగా శకునాలపల్లి పంచాయతీలో కార్యదర్శి కరీముల్లా చేపడుతున్న వాటర్ ట్యాంక్ శుభ్రతను ఆయన పరిశీలించారు. ప్రతిరోజు పంచాయతీలో వాటర్ ట్యాంక్‌ను సందర్శిస్తామని, ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటూ గ్రామస్తులకు అందుబాటులో ఉండాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'యువగళం' జయప్రదానికి తరలిన నాయకులు

ప్రజాశక్తి-సంగం

సంగం చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద నుండి యువగళం పాదయాత్ర జయప్రదానికి మండల టిడిపి నాయకులు బయల్దేరారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి మాట్లాడారు. నాయకులను, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమలో లోకేష్‌బాబు పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి అయిందన్నారు. జిల్లాలోకి వస్తున్న లోకేష్ బాబు పాదయాత్రకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరవుతున్నారన్నారు. రాయలసీమలో టిడిపి ఎంఎల్ఎలు ముగ్గురు మాత్రమే ఉన్నారని, ఎలా పాదయాత్ర చేస్తారో చూద్దామన్న మంత్రులు, ఎంఎల్ఎలకు లోకేష్ బాబు సినిమా చూపించారని ఎద్దేవా చేశారు.

సంగం నుండి మర్రిపాడులో ప్రారంభమయ్యే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు సంగం మండల టిడిపి నాయకులు భారీగా తరలివెళ్లారు. సంగం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద నుండి పెద్ద ఎత్తున భారీ వాహన శ్రేణితో ఉత్సాహంతో బయల్దేరి వెళ్లారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ యువగళంకు తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : నారా లోకేష్ యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం భారీ సంఖ్యలో 45 కార్లలో తెలుగు తమ్ముళ్ల మర్రిపాడుకు బయల్దేరారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు జెండా ఊపి బయల్దేరారు. జిల్లాకు వస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారని, అదేవిధంగా కావలి నియోజకవర్గ పాదయాత్రలో యువకులు కిక్కిరిసిపోయేలా పాదయాత్ర సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కావలిలో...

నేడు యువగళం స్థూపం ఆవిష్కరణ

ప్రజాశక్తి-మర్రిపాడు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం సాయంత్రం జిల్లాలోకి ప్రవేశించింది. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బీద రవిచంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు బాణసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. జిల్లా నలుమూల నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంగళవారం రాత్రి పడమటినాయుడుపల్లి క్యాంప్ వద్ద విడిది అనంతరం బుధవారం నాటికి 1600 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా చుంచులూరులో ఏర్పాటు చేసిన మైలురాయి స్థూపాన్ని లోకేష్ బాబు ఆవిష్కరిస్తారు. అనంతరం చుంచులూరు నుండి అనంతసాగరం మండలం గోగులపల్లి, అగ్రహారం, బొమ్మవరం మీదుగా చిలకల మర్రిలో రాత్రికి బస చేస్తారు. బద్వేల్ టిడిపి నాయకులు విజయమ్మ, రితేష్ రెడ్డి, కైవల్య రెడ్డి ఉన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పెద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల సంఖ్య పెంచుటలో భాగంగా మంగళవారం పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, చుట్టూ ఉన్న గ్రామాలలో క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ మేరక ఆర్లపడియ గ్రామంలో ఉన్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి తమ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పదో తరగతి పరీక్షల్లో 583 మార్కులతో డివిజన్ పరిధిలో ప్రథమ స్థానంలో నిలిచిందని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోటు, పుస్తకాలు దుస్తులు, బూట్లు, సాక్సులు, బెల్టులు, బ్యాగ్స్ ఇస్తామని, పిల్లలు బడి మానకొండ బడికి పంపాలని ఉపాధ్యాయుడు ఆర్.నాగార్జున అన్నారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నాదెండ్ల చిన రమణయ్య, చిన్నరామయ్య, సిఆర్‌పి రాజేంద్ర పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK ISHRATH** (Old Name), daughter of **SHAIK AMEER BASHA** resident of Plot No: 42, Beside Aishvarriya Towers, Pullareddy Nagar, Kavali Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have Changed my name as

SHAIK ESHRATH
(New Name)
hereafter call all purpose in future.

హెచ్చరిక నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా నా క్లయింటు శ్రీ **కండ్లగుంట కృష్ణారెడ్డి,** తండ్రి **వెంకట సుబ్బారెడ్డి,** గారు **ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో** క్రింది చూపిన షెడ్యూలు ఆస్తిలో తనకు రావలసిన భాగమున కొరకు **O.S.No.34/2019** అను కేసువేసి, **తే11-03-2020 దిన** కోర్టు వారి డిక్రీ పొందియున్నారు. నా క్లయింటు పత్యర్థులు అయినటువంటి **ఆంద్రగురవారెడ్డి** అతని సోదరులు కోర్టు డిక్రీని మభ్యపెట్టి షెడ్యూలు ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించు చున్నారని తెలిసినది. అంతేకాకుండా నా క్లయింటు కోర్టు ద్వారా డిక్రీని అమలు చేయమని పిటిషన్‌ను ఉదయగిరి కోర్టులో దాఖలు చేసి కూడా ఉన్నారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరిపిన అవి చెల్లవు మరియు నా క్లయింటుపై బద్ధగించవు. అంతే కాకుండా లావాదేవీ జరిపిన వారిపై నా క్లయింటు చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును.

షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వరికుంటపాడు మండలం, వరికుంటపాడు గ్రామ పొలాలు.

క్ర.సం.	సర్వే నెం.	విస్తీర్ణం
1.	270/10	య.2.32 సెంట్లు
2.	252/5	య.3.00 సెంట్లు
3.	275/8	య.1.55 సెంట్లు
4.	218/10	య.3.24 సెంట్లు
5.	254/1	య.3.54 సెంట్లు
6.	268/7	య.0.68 సెంట్లు
7.	219/7బి	య.3.50 సెంట్లు
8.	246/2	య.1.28 సెంట్లు
9.	246/16	య.1.28 సెంట్లు
కనియంపాడు గ్రామ పొలాలు		
10.	89/5	య.5.30 సెంట్లు
11.	77	య.3.84 సెంట్లు
12.	70	య.7.84 సెంట్లు

Sd/- కె.కృష్ణారెడ్డి
తండ్రి వెంకట సుబ్బారెడ్డి
ఆంద్రవారిపల్లి గ్రామం

ఇట్లు
షేక్.సుభాన్ బాషా
న్యాయవాది, ఉదయగిరి

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-జలదంకి

గత కొన్ని సంవత్సరాల నుండి రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహశీల్దారు సిహెచ్. పద్మావతి అన్నారు. మండలంలోని వేములపాడు, చిన్న క్రాక పంచాయతీ కేంద్రాలలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహశీల్దార్ భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ సదస్సు ద్వారా పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రామస్తుల నుండి భూములకు సంబంధించి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో వేములపాడు సర్పంచ్ బి.వెంకటకృష్ణారెడ్డి, చిన్న క్రాక సర్పంచ్ పి.సుస్మిత, డిప్యూటీ తహశీల్దార్ భరత్, విఆర్ఒ బాలకోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనసేన వార్డు ఇన్‌ఛార్జ్‌ల నియామకం

ప్రజాశక్తి - కావలి

జనసేన పార్టీ కావలి పట్టణంలో మొదటి విడత వార్డు ఇన్‌ఛార్జులను కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ మంగళవారం నియమించారు. జనసేన పార్టీని బలోపేతం చేసేదిశగా కావలి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డుకు బత్తుల సుభాషిణి, 7వ వార్డుకు సాధనాల మణికంఠ, 8వ వార్డుకు బెల్లంకొండ ఉదయభాస్కర్, 9వ వార్డుకు టివిఎస్.శరణ్, 10వ వార్డుకు ఎమ్‌డి.తసిఫ్, 13వ వార్డుకు కె.రామాంజనేయులు, 14వ వార్డుకు ఆలా శ్రీనాథ్, 15వ వార్డుకు రామిశెట్టి మురళీకృష్ణ, 16వ వార్డుకు వెంకటాద్రి నాయుడు, 21వ వార్డుకు వి.ఎల్.వి.ప్రవీణ్ కుమార్, 30వ వార్డుకు జి.ఎస్.ఎం. రవికుమార్‌లను నియమించారు. 31వ వార్డుకు జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్యను, 32వ వార్డుకు బెల్లంకొండ మస్తాన్‌బాబు, 37వ వార్డుకు తేలప్రోలు నాగార్జున, 38వ వార్డుకు పార్టీ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేశ్, 40వ వార్డుకు జి.మధువంశీలను ఆయా వార్డుల అధ్యక్షులుగా అళహరి సుధాకర్ నియమించారు. ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ పొబ్బ సాయివిఠల్ మాట్లాడుతూ మిగిలిన వార్డులకు కూడా త్వరలో అళహరి సుధాకర్ సూచనలమేరకు వార్డుప్రెసిడెంట్లు, వార్డు కమిటీలు, బూత్ ఇన్‌ఛార్జిలను నియమించినట్లు తెలిపారు.



ఆలా శ్రీనాథ్‌కు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న అళహరి సుధాకర్